విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఆర్థిక పరిపుష్టి: మంత్రి కాకాణి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక పరిపుష్టి కల్పిస్తూ ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తమదని మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. తోలుత గ్రామంలోని యం ఆర్ ఓ కాలనీలో 64 లక్షల వ్యయంతో నిర్మించిన సైడు కాలువలు ప్రారంభోత్సవ శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నదీ లేనిదీ ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, సాంకేతిక కారణాల వల్ల ఆగిపోతే సరిదిద్ది మంజూరు చేయడం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ముఖ్యోద్దేశమన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు తెలుసుకుంటూ, గ్రామానికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాల తర్వాత ప్రజల్లోకి ధైర్యంగా వెళ్ళగలిగి, అందించిన సంక్షేమం గురించి వివరించే అవకాశం కలిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చిన ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ప్రతీ గ్రామంలో ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి నూటికి నూరు మార్కులు వేశారన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి కుటుంబానికి వివిధ పథకాల కింద ఆర్థిక లబ్ది చేకూర్చామని వివరిస్తూ, తాటిబోయిన ఈశ్వరమ్మకు 7 లక్షలు, ఎల్లూరు జయమ్మకు 6 లక్షలు, పసుపులేటి రత్నమ్మకు 5 లక్షలు ఈ మూడేళ్లలో అందించామన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక లబ్ది చేకూర్చిన ప్రభుత్వాలు గతంలో ఎన్నడూ లేవన్నారు. పొదలకూరు పంచాయ తీలో కోటి 64 లక్షల వ్యయంతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషక రమన్నారు. గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రైతుల జీవన విధానం గురించి గానీ, పంటల గురించి గానీ ఏమాత్రం అవగాహన లేని వారు కూడా ప్రభుత్వ వ్యవసాయ విధానం గురించి విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికా చిట్టెమ్మ, ఎంపీడీవో నగేష్ కుమారి, తహసీల్దార్ ప్రసాద్, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కలిగిరి: కలిగిరి మండలంలోని ఎరుకల రెడ్డి పాలెం లో మంగళవారం గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయ గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నియోజ కవర్గ వైసీపీ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని గడపగడప తిరుగుతూ ప్రజల ఎదురుకుంటున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు పొందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం స్థానిక గ్రామ ప్రజలు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా వెనువెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్త లు గ్రామ ప్రజలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ లబ్ధిదారునికి ప్రోత్సాహక నగదు అందజేత

విశాలాంధ్ర- కందుకూరు: పట్ట ణంలోని మహాదేవపురం లేఔట్ లోని జగనన్న కాలనీలో మొట్ట మొదటిగా గృహంను పూర్తిచేసిన ఉన్నం అరుణ కుమారి లబ్దిదారునికి కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రోత్సాహంగా రూ 10వేల నగదును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద లందరికీ ఇల్లు పథకంలో భాగంగా పట్టణంలో నాలుగు లేఔట్లలో సుమారు 3350 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీలో నివేశ స్థలాలు అందించామని చెప్పారు. తొలి విడతలో దాదాపుగా 1000 గృహాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అందులో దాదాపుగా 700 ఇల్లు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం భారతదేశ రెండో స్థానంలో ఉందని త్వరలో మొదటి స్థానంలో నిలుస్తుందని వివరించారు. నివేశ స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వాలు నివే స్థలాలను పంపిణీ చేయడం ఆనవాయితీ అని చెప్పారు. జనాభా పెరిగినట్లుగా భూమి మాత్రం పెరగదని వివరించారు. నిరుపేదలకు గతంలో ఐదు సెంట్లు నివే స్థలాలు అందిం చమన్నారు. అనంతరం మూడు సెంట్లు స్థలాలు కేటాయించగా, నీవే స్థలాలు లభ్యత లేకపోవడంతో ఇప్పుడు ఒక సెంటు మాత్రమే ఇవ్వాల్సి వస్తుందని చెప్పారు. నిరుపేదలకు గతంలో ఇచ్చిన భూమి కంటే ఎప్పుడు ఇచ్చే భూమి విలువ అధిక రెట్లు ఉందని పేర్కొన్నారు. నివేశ స్థలాలు పొందిన లబ్దిదారులు త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఈఈ శర్మ ,గృహ నిర్మాణ శాఖ డి ఈ నాగేశ్వరరావు, కందుకూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ,గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలి

విశాలాంధ్ర- బిట్రగుంట: పేద ప్రజలకు సత్వర సేవలు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలుచేస్తున్న పలుసంక్షేమపథకాలు పాద దర్శకంగా అమలు జరిగేలా చూడవలసిన బాధ్యత సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పైఉందని కావలిడివిజన్ అభివృద్ధిఅధికారి ఎస్ కనక దుర్గభవాని మంగళ వారం జువ్వలదిన్నెలోఅన్నారు. ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్ ఈ- శ్రమ కళ్యాణమస్తు, వివాహధ్రువీకరణ పత్రాల మంజూరు, పాస్టర్ల హానిరోనియం వంటిపథకాలపై సిబ్బంది ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న ఈ- సర్వీసులు సిబ్బంది విధులు హాజరువంట"రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపైసిబ్బందికి వాలంటీర్లకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో గోవిందరావు స్థానిక వైసీపీ నాయకులు గోవిందస్వామి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కిడ్నీ బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కందుకూరు: కోవూరు గ్రామం ఎస్సీ కాలనీకి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పొంతగాని నిర్మలమ్మ కు ఆర్థిక సహాయం అందించినట్లు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ కందుకూరు నియోజకవర్గం అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మలమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు కోవూరు గ్రామస్తులు తన దృష్టికి తీసుకుని రావటం జరిగిందని చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి నాదెండ్ల రమణయ్య, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, వలేటి వారిపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, లింగ సముద్రం మండలం ప్రధాన కార్యదర్శి పూరిమెట్ల మాల్యాద్రి, కందుకూరు ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శిమనకే మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

మినుము పంట పరిశీలించిన ఏఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామం లో గ్రామ సర్పంచ్ ఇరుపని సతీష్, గ్రామ రైతులతో కలిసి మినుము పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంట వేసి నెల రోజులు అయిందని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ముందుగా పొలంలో నీళ్లు నిలబడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చుండి రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సహాయకులు సీ హెచ్.రవీంద్ర మరియు రైతులు కామినేని నరసింహం, ఇ.చిన్నంకయ్య చొప్పర అశోక్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత విద్య

విశాలాంధ్ర- తోటపల్లిగూడూరు: తాను ప్రభుత్వ పాఠశా లలో చదివిన విద్యార్థినేనని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ షేక్. గౌస్ పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు రూ. 20 వేల క్రీడా సామాగ్రిని మేదరమిట్లలో హెల్త్ డిపార్ట్మెంట్లో సీనియర్ అసిస్టెంట్ షేక్. పెద మస్తాన్ వలి జ్ఞాపకార్థంగా ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో అసిస్టెంట్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పలు రంగాల్లో అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నా రన్నారు. తాను ప్రభుత్వ స్కూల్లోనే చదువుకున్నానన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి భారతదేశం కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాల్లో చాటాలని గౌస్ విద్యార్థులకు సూచిం చారు. మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. సర్పంచ్ సరళ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణిం చాలని సూచించారు. పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందించిన గౌస్ కు ప్రధానోపాధ్యాయులు బి. రామా నుజయ్య ప్రత్యేక కృత్జ్ఞతలు తెలిపారు. ఏపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ హజరత్ నెహ్రూ బాల్యం గురించి వివరించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎ. సుభాషిణి, కె. వసంత లక్ష్మి, చైర్మన్ స్వాతి పాల్గొన్నారు.

కృష్ణకు అభిమానుల నివాళులు

విశాలాంధ్ర- కోవూరు: సూపర్ స్టార్ కృష్ణ మృతిని అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. కోవూరు నియోజకవర్గం లో అభిమానులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి చెందారు. నియోజక వర్గం లోని గాదిల దిన్నె గ్రామ యువ నేత వీరాభిమాని కాంగ్రెస్ నేత. గంధం సుబ్బయ్య ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి గటించారు. అదేవిదంగా పలు గ్రామం ల్లో కృష్ణ కు నాయకులు అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. తెలియ కుండా నే, కృష్ణ అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారు.

మిక్స్ కాలనీ వాసులకు యుద్ధ ప్రాతిపదికన తాగునీరు

విశాలాంధ్ర- జలదంకి: జమ్మలపాలెం పంచాయతీ పరిధిలోని మిక్స్ కాలనీవాసులకు యుద్ధ ప్రాతిపదికన తాగునీటి సరఫరా చేసి జమ్మలపాలెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి అందరి మన్ననలు పొందారు. నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు, ఈ క్రమంలో సోమవారం విద్యుత్తు వైరు కాలిపోయి ప్రజలకు అందించే తాగునీటికి అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ అప్పటికప్పుడే ఆ వైరు నే సరిచేసి తాగునీరు సరఫరా జరిగేలా చూశారు. ఆ సంతోషం ఎక్కువసేపు లేకుండా మరల వైరు కాలిపోయింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మంగళవారం ఉదయాన్నే పట్టు వదలని విక్రమార్కునిలా... అప్పటికప్పుడు కొత్త కేబుల్ వైర్ తెప్పించడమే కాకుండా, సిమెంట్ స్తంభాలు నాటించి తాగునీరు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఇదంతా చూస్తున్న మిక్స్ కాలనీ వాసులు సర్పంచ్ తీరును ప్రశంసిస్తున్నారు.

రహదారి భద్రత పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- కందుకూరు: నెల్లూరు ఉప రవణా కమీషనర్ బి చందర్ ఆదేశాల మేరకు కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి ఎస్.కె యం.డి రఫీ సి.హెచ్ రాంబాబు, మోటార్ వాహనాల తనిఖీ అధికారి, ఎన్ఫోర్స్మెంట్, నెల్లూరు వారి ఆధ్వర్యంలో కందుకూరు లోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల నందు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి ఎస్.కె యం.డి రఫీ మాట్లాడుతూ రహదారి భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహన పత్రములను చెల్లుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ప్రతి వాహనదారుడు లైసెన్స్ తీసుకుని వాహనం నడపాలని, మోటారు సైకిల్ నడుపు వారు హెల్మెట్ ధరించాలని, కారు నడుపువారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, నిర్లక్ష్యంగా పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడుపరాదని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో స్పందించి వారికి సహాయం చేయాలన్నారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ రవి కుమార్ పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర- కందుకూరు: 2024 ఎన్నికలలో కందు కూ రు నియోజక వర్గం లో టిడిపి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కందుకూరు నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక వెంగమాంబ ఫంక్షన్ హాల్ నందు కందుకూ నియోజకవర్గ ఆర్టీఎస్ శిక్షణా కార్యక్రమంను నాగేశ్వరరావు అధ్యక్షతన భారీ స్థాయిలో నిర్వహించారు. తొలుత పట్టణంలోనీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వెంగమా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జనార్దన్ రెడ్డి ,బీద రవిచంద్ర, పోదిలి శ్రీనివాసరావు, దివి శివరాం, కామేపల్లి శ్రీనివాసరావు, శ్రీదేవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల నుంచి కందు కూరు నియోజకవర్గం లో టిడిపి మెరుగైన ఫలితాలు కనబరు స్తున్నప్పటికీ గెలుపు సాధించలేకపోతుందని వచ్చే ఎన్నికలలో కచ్చితంగా టిడిపి జెండాను ఎగరవేసి కందుకూరు టిడిపికి కంచుకోటగా మార్చాలని సూచిం చారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి వచ్చే ఎన్నికల్లో టిడిపి సీటును గెలిపించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు బహుమతికి అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఐదు మండలాల అధ్యక్షులు టిడిపి సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘరానా దొంగ అరెస్ట్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్న నిందితుడిని నెల్లూరు బాలాజీ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సాయంత్రం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగర పరిధిలో పలు దొంగతనాలు చేస్తూ దొరక్కుండా తిరుగుతున్న దాసరి రాజేంద్రను స్థానిక మానస హోటల్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు 13 1/2 సవర్ల బంగారం, 150 గ్రాముల వెండిని, రూ.5,50,000 విలువ గలవి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాములు నాయక్, ఎస్ఐ బోజ్యపాల్గొన్నారు.

ఇంటింటికి వైద్యం ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర- ఉలవ పాడు: ఇంటింటికి వైద్యం ఫ్యామిలీ డాక్టర్ విధానం(ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్) లో భాగంగా ఈరోజు ప్రా థమిక ఆరోగ్య కేంద్రం కరేడు పరిధి లోని ఉలవపాడు 3 సచివాలయం పరిధి లోని కొల్లూరుపాడు ఎస్సీ కాలనీ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించి రోగులను పరీక్షించి కార్యక్ర మంలో భాగంగా లేవలేని స్థితిలో ఉన్న రోగులను వారి ఇంటి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారికి నెలకు సరిపడా మందులు ఇచ్చారు. ఇంకా ప్రతి నెల మూడవ మంగళవారం 104 వాహనం వస్తుందన్నారు. ఈ కార్యక్ర మం లో కరేడు వైద్యాధికారి రమ్య జ్యోతి, 104 వైద్యులు లక్ష్మీ నరసింహం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివా లయం ఏఎన్ఎం సులోచన, ఎంఎల్హెచ్పి విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్, ఆశా కార్యకర్త తులసి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం ఇవ్వలేదు...

విశాలాంధ్ర- ముత్తుకూరు: నవంబర్ నెల బియ్యం ఇంకా తమకు ఇవ్వలేదని ముత్తుకూరు గొల్ల వీధి గిరిజనులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లై డిప్యూటీ దాసుల జగదీష్ కు విన్నవించారు. స్థానిక వైసీపీ నాయకులు కాకుటూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ముత్తుకూరు గొల్ల వీధి గిరిజనులు తాసిల్దార్ కార్యాని కి వచ్చి ఈనెల 15వ తేదీలోగా బియ్యం ఇవ్వాల్సి ఉండగా తమ ఇళ్ల వద్దకు నేటి వరకు బియ్యం ఇచ్చే వ్యాను రాలేదని తమకు వెంటనే బియ్యం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జగదీశ్వర్ కు విన్నవించారు. వెంటనే ఆయన స్పందిస్తూ వ్యాన్ వ్యక్తికి ఫోన్ చేసి బియ్యం ఎంత వచ్చాయి అని అడిగి తెలుసుకున్నారు వెన్ వ్యక్తి సాజిద్ తమకు పూర్తిస్థాయిలో బియ్యం రాలేదని తమకు స్టాకు తక్కువగా ఇచ్చినందునే అందరికీ ఇవ్వలేకపోయాం సార్ అని బోధించారు వెంటనే స్పందిస్తూ బియ్యం డీలర్ వద్ద రెడీగా ఉన్నాయని వెంటనే తీసుకెళ్లి గిరిజనులందరికి అర్ధరాత్రి వరకు కచ్చితంగా బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గిరిజనులు వెంటనే తమ ఇళ్లకు వద్దకు వెళ్లాలని వ్యాన్ వచ్చి మీకందరికీ బియ్యం వస్తుందని వారికి తెలియజేయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర- అనుమ సముద్రం పేట: బాలల దినోత్సవం వారో త్స వాల సంద ర్భం గా ఏఎస్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అంద జేశారు. హెడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెలగపాటి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోక్సు చట్టం ,సుకన్య సమృద్ధి యోజన, సమానత్వం, ప్రభుత్వ పథకాలు, బాలల హక్కులు అనే అంశాలపై వకృత్వ పోటీలు నిర్వహించారు. ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు దొరబాబు అధ్యక్షతన విజేతలకు బహుమతులు అందజేశారు. చైతన్య జ్యోతి ఎన్జీవో చైల్డ్ లైన్ డైరెక్టర్ శ్రీనివాసరావు ,ఎస్ఐ సుభాని, జైలు సురేష్ జిలాని బాష, నిర్వాహకులు వెలగపాటి వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులు కుటుంబాలను పరామర్శించిన చేజర్ల

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు మండలం కు చెందిన టీడీపీ నేత పృథ్వి శ్రీనివాసులు చికిత్స లో ఉన్నారు. టీడీపీ వీరాభిమాని ఇంతా శ్రీనివాసులు మాతృ మూర్తి కౌసలమ్మ వర్ధంతి జరిగింది. ఈ నేపథ్యంలో టీడీపీ నెల్లూరు పార్లమెం ట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి ఈ కుటుంబం సభ్యులు ను మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమం లో గుంజి శ్రీహరి, ఇంటూరు విజయ్, నాసిర్ వహీద్, గునుపాటి రవీంద్ర రెడ్డి , నాగయ్య ఉన్నారు.

కృష్ణ మృతి సినీరంగానికి పెద్ద లోటు

-మైనారిటీ నాయకుడు కరీముల్లా

విశాలాంధ్ర- కొడవలూరు: సినీరంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన సూపర్ స్టార్ కృష్ణ మృతి ఆయన అభిమానులకు, సినీ రంగానికి తీరని లోటని మైనారిటీ నాయకుడు ఎం డి కరీముల్లా తెలిపారు. మండ లంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో మంగళవారం కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ కృష్ణ పేరుతో స్టాంపు ముద్రించాలని ఆయనను గౌరవించాలని , ఆస్ట్రేలియా దేశంలో సైతం కృష్ణ పేరుతో స్టాంప్ ముద్రించారని ఆయన తెలిపారు. గట్టమనేని కుటుంబంలో ఈ సంవత్సరంలో ముగ్గురు మరణించారని ఆయన కుమారుడు సినీనటుడు మహేష్ బాబుకు మనోధైర్యం కలిగించాలని కోరుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమానులు, మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి

విశాలాంధ్ర- ఉలవపాడు: మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జగనన్న స్వచ్ఛ సంకల్పం, తాగునీటి సరఫరా, ఇంటి పన్నుల వసూలు , సచివాలయ ద్వారా అందించు పౌర సేవలపై లింగ సముద్రం, ఉలవపాడు మండలాల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలను సారం ప్రతి మండలంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం అక్షర చైతన్యం స్పందన తదితర విషయాలపై ఇప్పటికే సచివాలయ సిబ్బంది కి ప్రత్యేక వర్క్ షాప్ ల ద్వారా ట్రైనింగ్ నిర్వహించామని, దాని ప్రకారం నవరత్నాలు అప్డేట్ గా వస్తున్న ప్రతి విషయంపై ఎప్పటికప్పుడు చాలా ఉత్సాహంగా పనిచేసే నిర్దేశించిన సమయానికి అన్ని పనులు సక్రమంగా నిర్వహించాలని మీరు నిర్వహించే పనుల పరిస్థితిని బట్టి క్షేత్రస్థాయిలో లబ్ధిదారుడు ప్రభుత్వం అందించే ప్రతి పథకానికి లబ్ధి పొందే విధంగా ప్రవర్తించాలని ఆమె కోరారు అదేవిధంగా సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఏకరూపు దుస్తుల ధరించి సమయ పాలన పాటించాలని అలా పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివిజ నల్ పంచాయతీ అధికారి కె. కృష్ణ మోహన్ , డివిజనల్ అభివృద్ధి అధికారి పి. పద్మజ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యల్. చెంచమ్మ, ఉలవపాడు, లింగసముద్రం మండలాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

17న గంధ మహోత్సవం

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండల కేంద్రంలో వెలసిన హజరత్ షా గులాం న క్షాబంద్ గౌస్ మోదిన్ వారి మూడవ గంధ మహోత్సవం ఈనెల 17వ తేదీ రాత్రి నిర్వ హించనున్నట్లు దర్గా పీఠాధిపతి ఎస్ జి ఎన్ హఫీజ్ పాషా తెలిపారు. ఏ ఎస్ పేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హజరత్ సయ్యద్ ఖాజా ర హ్మతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాలో ఆరో పీఠాధిపతిగా సేవలందించారని తెలిపారు. 36 ఏళ్లుగా హజరత్ వారి సేవలో ఎస్జిఎన్ గౌస్ మోదీన్ గడిపారని తెలిపారు. వందలాదిమంది శిష్య బృందం ఆయనకు ఉంద న్నారు. 2019లో ఆయన పరమ పదించారని తెలిపారు. దర్గా ఆవర ణలో ఉన్న ఆయన సమాధి వద్ద నిత్యం ధూప దీప నైవే ద్యాలు జరుగు తున్నాయన్నారు. ప్రతి ఏడాది గ్రంథం నిర్వహి స్తున్నామన్నారు. 17న గంధం ,18న ఉరుసు, 19న తహలీల్ ఫాతెహ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

హోల్డ్ సర్వే పై శిక్షణ

విశాలాంధ్ర- కలిగిరి: కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయతి లోని సచివాలయం లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై హెూల్డ్ సర్వే పై వాలంటీర్స్ కి శిక్షణా కార్యక్రమం మండల విస్తరణ అధికారి, వెలుగోటి మధు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశం హెూల్డ్ సర్వేలో ప్రభుత్వ పథకాలు, విద్యాసమాచారం, ఆరోగ్య సమాచారం,మహిళా భద్రత,హౌస్ హెూల్డ్ మాపింగ్, మ్యారేజ్ ధ్రువీకరణ పత్రాలపై శిక్షణా గురించి సంబందించిన సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ ద్వారా ఈ సర్వే జరిగే విధంగా తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమం లో సెక్రటరీ మల్లికార్జున, వెల్ఫేర్ అసిస్టెంట్ అజయ్ పాల్గొన్నారు.

16న వికేంద్రీకరణకు మద్దతుగా ర్యాలీ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీభాగ్ ఒడంబడిక స్ఫూర్తితో వికేంద్రీ కరణకు మద్దతుగా 16వ తేదీ ఉదయం 10 గంటలకు ఆత్మకూరు ఆర్టీసీ డిపో వద్ద నుండి బస్టాండ్ సెంటర్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఒకే చోట అన్ని రకాలు పుస్తకాలు వున్న ప్రదేశమే గ్రంథాలయం

విశాలాంధ్ర- కోవూరు: పాఠకులకు ఉపయోగపడే పుస్తకాలు అన్ని ఒక చోట ఉంచే కేంద్రాన్ని గ్రంథాలయం అని అంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మి అన్నారు. కోవూరు స్థానిక డిగ్రీ కళాశాల లో ని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్సు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 55వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, గ్రంథాలయం ఒక దేవాలయం అని అన్నారు ఈ గ్రంధాలయలు ఆధునిక దేవాలయం గా నేటికి చెక్కుచదరని ఆదరణ తో భాసిల్లుతున్నాయని, విజ్ఞాన భాండా గారులుగా పేరొందిన గ్రంథాలయం తో భవితకు బంగారు బాట వేసుకోవచ్చున్నారు పుస్తకాలు ను చదువు, వాటిని ప్రేమించు అప్పుడే విజ్ఞాన్ని సంపాదించు కోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ జీవితం లో ఎదగాలంటే ప్రతి ఒక్కరికి పుస్తకపఠనం తప్పని సరి అన్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వచ్చినప్పటికిపుస్తకాలు ప్రాధాన్యత తగ్గ లేదని గుర్తు చేసారు. ఈ బాండగరాలు మరింత ఎక్కువ గా విస్తరణ జరిగిన నాడే సమాజానికి మేలు జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయం అధికారి డాక్టర్ నరమాల ప్రభాకర్ ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్ లో కిడ్నీ రాళ్లకు అత్యాధునిక లేజర్ చికిత్స

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: కిడ్నీలోని రాళ్లను తొలగిం చేందుకు ఎలాంటి కోత లేకుండా లేజర్ చికిత్స విధానంతో పూర్తిగా నయం చేసే అత్యాధునిక వైద్యం నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో అందు బాటులోకి వచ్చిందని హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ వేదమూర్తి రెడ్డి తెలిపారు. మంగళవారం వారు నెల్లూరు అపోలో హాస్పిటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కిడ్నీలో ఉండే రాళ్ల పరిమాణాన్ని బట్టి వాటిని తొలగించేందుకు ఇప్పటి వరకూ కోత ద్వారా శస్త్ర చికిత్స నిర్వహించేవాళ్లన్నారు. కానీ నెల్లూరు అపోలో హాస్పిటల్ లో ఎలాంటి కోత లేకుండా అత్యాధునిక లేజర్ చికిత్సను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. 60 వాల్ట్ ధులియం ఫైబర్ లేజం పరికరం సహాయంతో ఎండోస్కోపి విధానం ద్వారా రెట్రోగ్రేడ్ ఇంట్రారీనల్ సర్జరీ కోత లేకుండా కిడ్నీలోని రాళ్లను తొలగించే వైద్యాన్ని అపోలో హాస్పిటల్ అందు బాటులోకి తీసు కొచ్చిందని చెప్పారు. ఈ 60 వాల్ట్ ధులియం ఫైబర్ లేజర్ పరికరం నెల్లూరు అపోలో హాస్పిటల్ లో తప్ప సదరన్ ఆంధ్రప్రదే శ్ లో మరెక్కడా లేదని చెప్పారు. ఈ సందర్భంగా అపో లో హాస్పిటల్ యూరాలజీ విభాగం లో కిడ్నీ స్టోన్ చెకప్ ను ప్రారంభించినట్లు వారు వివరించారు. అంతే కాకుండా రోగులకు అతి తక్కువ ఫీజును కూడా నిర్ణయిం చినట్లు పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకూ నెల రోజుల పాటూ కేవలం 999 రూపాయలకే ఈ కిడ్నీ స్టోన్ చెకప్ ను అందిస్తున్నట్లు తెలియజేసారు. ఈ అవకాశాన్ని కిడ్నీలో రాళ్లతో బాధపడే వారు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీరాం సతీష్, డాక్టర్ వేదమూర్తి రెడ్డి కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అపోలో హాస్పిటల్ ఆపరేషన్ మేనేజర్ బాలరాజ్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రాయుధం 70 శాతం సోమశిలలో చిత్రీకరణ

- నెల్లూరు జిల్లాతో సూపర్ స్టార్ కృష్ణకు అనుబంధం
- కృష్ణ మృతితో ఆవేదన వ్యక్తంచేసిన జిల్లా వాసులు

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): సూపర్ స్టార్ కృష్ణ నటించిన చిత్రాలలో ఘన విజయం సాధించిన వజ్రాయుధం సినిమా ఆత్మకూరు నియోజకవర్గం సోమశిల లో 70 శాతం చిత్రీకరణ జరిగింది. ఈ చిత్రంలో నటించిన నటీనటులతో సహా దర్శక నిర్మాతలు అందరూ హేమాహేమీలు కావడం విశేషం. 1985 జూలై రెండవ తేదీన రిలీజ్ అయిన ఈ చిత్రం సినీ ఇండస్ట్రీలో బాక్స్ ఆఫ్ హిట్ గా నిలిచింది. 1984లో దాదాపు రెండు నెలల పాటు నిర్మాణంలో ఉన్న సోమశిల జలాశయం సమీపంలో చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం కథా నాయకుడు కృష్ణ 29 రోజులు సోమశిల లో ఉండి నటించగా చిత్ర కథానాయక శ్రీదేవి 12 రోజులపాటు ఇక్కడ ఉండి ఈ చిత్రంలో నటించారు.. కృష్ణ, శ్రీదేవి లాంటి అగ్రతారలు నటించిన ఈ చిత్రం దాదాపు రెండు నెలల కాలంలో ఈ సినిమా షూటింగ్ చూసేందుకు జిల్లా నలుమూలల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా జనం కూడా వచ్చారు. అప్పట్లో ప్రైవేటు బస్సులు మాత్రమే ఉండడం రహదారి సరిగా లేకపోయినా ఓ యాత్ర లాగా బస్సులను ఇక్కడికి టూరిస్ట్ బస్సులుగా కూడా చిత్రం షూటింగ్ చూసేందుకు వచ్చారు. ఈ చిత్రంలో చిత్ర పరిశ్రమలోని సూపర్ స్టార్ డైరెక్టర్ అయిన రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా టాలీవుడ్ సూపర్ స్టార్ కృష్ణ హీరోగా, ఇండియన్ బ్యూటీ శ్రీదేవి హీరోయిన్ నటించగా ఈ చిత్రంలో రావుగోపాల్ రావు, కైకాల సత్య నారాయణ, సీనియర్ నటులు కాంతారావు, అల్లు రామ లింగయ్య, నూతన ప్రసాద్ లాంటి హేమ హేమ నటులు నటించగా సోమశిల జలాశయం నిర్మాణ దశలో ఈ చిత్రం చిత్రీకరణ జరిగింది. చిత్రం విడుదలైన తర్వాత ఘన విజయం సాధించడంతో ఈ ప్రాంత వాసులు ఎంతో ఆనందం వ్యక్తపరిచారు. నేడు హీరో కృష్ణ మృతితో ఆనాటి సినిమా చిత్రీకరణ విశేషాలు గుర్తు చేసుకుంటూ జిల్లా వాసులు కృష్ణ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

త్రినయని తన గురించి కీలకమైన నిజాన్ని తెలుసుకున్న నయని

విశాలాంధ్ర- నెల్లూరు: జీ తెలుగులో ప్రసారమయ్యే సీరియల్స్‌లో అందరికి ఇష్టమైనది, అత్యధిక రేటింగ్ వచ్చే సీరియల్ త్రినయని. అద్భుతమైన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకుల్ని కట్టిపడేసిన త్రినయని సీరియల్ రాబోయే ఎపిసోడ్స్‌లో మరింత యాక్షన్-ప్యాక్డ్ కంటెంట్‌తో ఆడియన్స్ ని ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. ఎపిసోడ్స్ లో ట్విస్ట్‌లు, కథని మలుపు తిప్పే కీలక సన్నివేశాలు ఆడియన్స్‌ను సంభ్ర మాశ్చర్యాలకు గురి చేస్తాయి. త్రినయనిసీరియల్‌రాబోయేయాక్షన్-ప్యాక్డ్ ఎపిసోడ్ లలో అత్యంతవిలువైన నాగమణిని తిరిగి పొందేందు కునయని తన ప్రయత్నాలను ప్రారంభిస్తుంది. మరోవైపు కాశీ మరియు వల్లభ మధ్య ఏదో జరుగుతుందని విశాల్ గమనిస్తాడు. దీంతో పాటు విలువైన, శక్తిమంతమైన ఆ నాగమణి అదృశ్యం వెనుక ఉన్న నిజాన్ని కనుక్కోవాలని తన ప్రయత్నాలను మొదలు పెడతాడు. మరోవైపు నాగుల చవితి నాడు నయని పూజ చేసేందుకు సిద్ధమవుతుంది. అక్కడకు సుమన మరియు ఆమె కుటుంబం కూడా వచ్చి నయనని చూస్తుంది. మరోవైపు పూజ చేస్తూనే నాగమణి ఎక్కడ ఉందా అని వెతుకుతూనే ఉంటుంది నయని. నాగమణి జాడ తెలుసుకునేందుకు ప్రమాదకరమైన పాము గుహలోకి కూడా వెళ్తుంది. అక్కడే ఆమె తనకు సంబంధించిన ఒక కీలకమైన నిజాన్ని తెలుసుకుంటుంది. మరి ఆ నిజం ఏంటి.? అనేది తెలియాలంటే త్రినయని సీరియల్ రాబోయే ఎపిసోడ్స్‌ని మిస్ కాకుండా చూడాల్సిందే. నాగమణిని నయని సంపాదిస్తుందా? ఆమె తెలుసుకునే ఆ షాకింగ్ నిజం ఏమిటి? ప్రేక్షకులు థ్రిల్ ఫీలయ్యే అద్భుతమైన కంటెంట్‌తో సిద్ధమైన త్రినయని సీరియల్.. సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8.30 నుంచి 9 గంటల వరకు మీ జీ తెలుగులో..

శాంతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు గ్రామంలో మొక్కలు పంపిణీకి మంగళవారం శ్రీకారం చుట్టారు. శాంతి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బయోడైవర్సిటీ ఆదేశాల మేరకు గ్రామంలో మొక్కలు పంపిణీ నిర్వహించామని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మొక్కలు పంపిణీలో జామ, ఉసిరి, నేరేడు, కానుగ, నిమ్మ ఆరు రకాల చెట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. శాంతి సేవా సంస్థ సంప్రదిస్తే ఎవరికి అవసరమైన మొక్కలు వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మంత్రి కాకాని ఆదేశాల మేరకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలు పొందిన వారికి మొక్కలు పంపిణీ చేస్తున్నామని ఇందులో భాగంగా వారి కుటుంబాలను కూడా గుర్తించామని తెలిపారు. సొంతంగా చెట్లను పెంచుకొని వారే సద్వినియోగం చేసుకునే విధంగా ఉంటుందని తెలిపారు. శాంతి సేవా సంస్థ అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ బయోడైవర్సిటీ స్టేట్ బోర్డ్ ఇచ్చిన సలహా మేరకు మండల వ్యాప్తంగా మొక్కల పంపిణీ చేపట్టామని తెలిపారు. ఎవరికి మొక్కలు అవసరం అయినా తమ సంస్థను సంప్రదిస్తే మొక్కలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి రమణ, సూపరెంటెండెంటు రవికుమార్, పంచాయతీ సెక్రెటరీలు సోనీ ,కృష్ణవేణి, లక్ష్మీ ,విమల పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీల ధర్నా

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండల తహశీల్దారు కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం కూలీల ధర్నా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు వెంకమరాజు మాట్లాడుతూ 30 ఏళ్లుగా కాగితాల పూరు గ్రామంలో పేదల సాగు చేసుకుంటున్న భూమికి రీ సర్వే నిర్వహించి ,వెంటనే పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలైన వీరికి ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకున్న భూమికి పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బడా బాబులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఉన్నారని వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుపేదలపై అధికారులు కక్షకట్టడం మానుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. మనుబోలు మండలం చుట్టు పక్కల గ్రామాల్లో ఎందరో కబ్జా కోరులు భూకబ్జా చేసి ఉన్నారని గుర్తు చేశారు. కాగితాలపూరులో నిరుపేదలకు పట్టాలు అందించాలని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తహశీల్దారును ఆదేశిం చినా జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. వ్యవసాయ సీజన్ కావడంతో వెంటనే భిన్నాలు చేసి అందరికీ సమా నంగా వచ్చే విధంగా పట్టాలు అందజేయాలని కోరారు. నిరుపేదలకు వెంటనే పట్టాలు అందిం చకపోతే ధర్నాను మరింత వేగవంతం చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు తహశీల్దార్ సుధీర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మాస్ రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దానం పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్య నిర్వహణకు కృషి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): వర్షాకాలపు సమస్యలను దృష్టిలో ఉంచుకుని సచివాల యాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు స్థానికంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 19/2 లెక్చరర్స్ కాలనీ సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ గురించి విచారించారు. కమర్షియల్, ఆస్తి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతిరోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు. విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్రస్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు.

అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లోని మహావిష్ణువు, అయ్యప్పస్వామి దేవాలయంలో అక్టోబరు 26 వ తేది నుండి డిసెంబర్ 5 వ తేదీ వరకు మాలధరించి దీక్ష భూ నిన స్వాములకు జరుగు తున్న నిత్యాన్నదానంలో భాగంగా సోమవారం రాపూరుకు చెందిన ఎలుగోటి సుజాతమ్మ కుటుంబ సభ్యులు, మద్దుల మడుగు నివాసస్తులు గుంజి కిష్టయ్య కుటుంబం సభ్యులు నిర్వహించారు. రాత్రి స్వాములకు బిక్ష దాతలు విజయమ్మ (ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని) కుటుంబ సభ్యులు నిర్వహించారు. కార్తిక మా సం సందర్భంగా మహావిష్ణువు పాదాల చెంత కార్తిక మాసం అంతా గోత్ర నామాలు, ప్ర త్యేక పూజలు సాయంత్రం మం త్రోచ్ఛారణల తో ఆకాశ దీపారాధన, నవంబర్ (14వతేదిన జరగవలసిన పూజ) 18 వ తేది శుక్రవారం ఆలయ ప్రాంగణం లో అయ్య ప్పస్వామి మకర పూజ నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని గోనుపల్లి గ్రా మంలోని మండల ప్రజా పరి షత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో సోమవారం జవహర్లాల్ నెహ్రూ 134వ జయంతి, చిల్డ్ర న్స్ డే పురస్కరించుకొని డాక్టర్ కందుకూరు కృష్ణయ్య రామసుబ్బమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారులు గోనుపల్లి ప్రజా వైద్యులు డాక్టర్ కందుకూరు చంద్రశేఖర్, రాపూరు ప్రజా వైద్యులు డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు,మనవడు ఆర్కె డెంట ల్ కేర్ డైరెక్టర్ డాక్టర్ కె.వంశీధర్ సంయుక్తంగా పాల్గొని ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించా రు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థు లందరికీ టూత్ పేస్ట్ టూత్ బ్రష్, విద్యా సామాగ్రి తదితర వాటిని ఉచి తంగా అందజేశారు. విద్యార్థు లందరికీ భోజనాల సదుపాయం కల్పించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు లక్ష్మీ, పరం ధామయ్య ,ప్రసాద్, శ్రీనివాసు లు, నరేంద్ర, విజయ లక్ష్మి, రాజేశ్వరి, ప్రభావతి, పాఠశా ల సహాయకులు పులగల ఆది లక్ష్మి ,గాలి శంకర మ్మ స్థానికులు పాల్గొన్నారు.

ప్యాకేజీని అందరికీ ఇవ్వాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: మత్స్య కార్యేతర ప్యాకేజీని కల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని సిపిఐ, టిడిపి నాయకులు మంగళవారం తహశీల్దార్ మనోహర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బూదూరు కృష్ణమోహన్, టిడిపి నాయకులు పల్లాల కృష్ణయ్య మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి 2019 ఏప్రిల్ నాటికి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున పంపిణీ చేస్తామని చెప్పి 35 కోట్ల 74 లక్షల రూపాయలు మంజూరు చేశానని వాటిని గత నెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశామని చెప్పారు అన్నారు. అయితే ముఖ్యమంత్రి లబ్ధిదారులకు ఖాతాలకు జమచేసి సుమారు 20 రోజులు అవుతున్న నేటికీ కొందరు బ్యాంకు ఖాతాలో నగదు జమ కాలేదని, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కూడా కొందరి పేర్లు కూడా జాబితాలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు పనులు మానుకొని ప్రతిరోజు బ్యాంకులకు వెళ్లి తమకు పడ్డాయా లేదా అని చూసుకొని వస్తున్నారని అందువల్ల అనేక ప్రయాసలకు వారు లోన్ కావాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశామని మరో వారంలోగా తప్పకుండా ప్రతి ఒక్కరికి ప్యాకేజీ మొత్తం వారి ఖాతాలకు జమ అవుతుందని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏడుకొండలు పాల్గొన్నారు.

17న వాహనాల వేలం పాటలు

విశాలాంధ్ర- బిట్రగుంట: కావలి స్పెషల్ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడ్డ మోటారు వాహనాల కుఈనెల17వతేదీ కావలి సెబ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తామని కావలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలు ఈనెల15వతేదీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ప్రకృతి వైపరీత్యాలు, అధికవర్షాల కారణంగా17వ తేదీకి మార్చామని ఆయన తెలిపారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర-విడవలూరు: మండల కేంద్రమైన విడవలూరు గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలలో భాగంగా రెండవ రోజున పుస్తక ప్రదర్శన , మాదక ద్రవ్యాల పై అవగాహన అనే కార్యక్రమాలపై గ్రంథాలయ భాండా గారం రూప ప్రదర్శనను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలలైన అక్షర స్కూలు, జడ్పీ హైస్కూల్ నుండి విద్యార్థిని, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హెడ్మాస్టర్లు శ్రీహరి, విజయ్ కుమార్,రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్పొరేట్ అస్పత్రుల్లో పేదలకు వైద్య సేవలందించిన ఘనత వైఎస్ఆర్‌దే: మంత్రి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద వానికి కార్పొరేట్ అస్పుపత్రుల్లో వైద్య సేవలు అందేలా కృషి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక మెడికవర్ ఆసుపత్రిలో నిర్మించిన గుండాల పద్మనాభ రెడ్డి ప్లాటినమ్ బ్లాక్ ను మంగళవారం ఉదయం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంబిభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ధనవంతులతో సమానంగా పేద వానికి కార్పొరేట్ అస్పుపత్రుల్లో వైద్య సేవలు అందేలా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి దే అని, ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడంతో, నేడు నిరుపేదలు ధైర్యంగా భరోసాతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలు పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధతో ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింతగా పటిష్టంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 108, 104 వైద్య సేవలతో పాటు ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మెడికవర్ ఆసుపత్రి అధునాతన వైద్య పరికరాలు, వైద్య సౌకర్యాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం అభినందనీ యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ ద్వారా సమాజంలో పేదలకు మరింత వైద్య సేవలను అందిం చాలని మంత్రి గోవర్ధన్ రెడ్డి, ఈ సందర్భంగా మెడిక వర్ ఆసుపత్రి యాజమా న్యానికి సూచించారు. మెడిక వర్ ఆసుపత్రి చైర్మన్ డా. అనిల్ కృష్ణ మాట్లాడుతూ 25 బ్రాంచ్ లతో, 5 వేల బెడ్స్ తో, 11 వేల మంది సిబ్బంది తో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మూడు రాష్ట్రాల్లో వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అధునాతన వైద్య పరికరాలతో మెడికవర్ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామన్నారు. అత్యంత అధునాతన సౌకర్యా లతో నిర్మించిన ప్లాటినం సూట్స్ ను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పొట్లూరి స్రవంతి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మెడికవర్ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.హరికృష్ణ, డా.సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ సుధాకర్, ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర- కొడవలూరు: మండల పరిధిలోని గౌతమ్ నగర్ గ్రామ పంచాయతీని జాయింట్ కలెక్టర్ కుర్మనాథ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేప ట్టారు. సచివాలయ సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి బుధవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వుండడం, జాయింట్ కలెక్టర్ సచివాలయాన్ని తనిఖీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇజ్తీమా ఏర్పాట్లను పరిశీలన

- రేపటి నుంచి రెండు రోజుల వరకు ప్రార్థనలు
- వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది వచ్చే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు స్థానిక బట్వాడిపాలెం సెంటర్ నూరుల్ హుదా అరబిక్ కాలేజ్ లో ఈ నెల రేపటి నుంచి రెండు రోజులపాటు జరిగే జిల్లా స్థాయి ఇజ్తీమా కార్యక్రమ ఏర్పాట్లను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇజ్తీమా పార్థనలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యేగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తు న్నారన్నారు. వేలాదిమంది ఈ మత ప్రార్థనలకు వచ్చే అవకాశాలు ఉండడంతో అందు కు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముస్లిం మతపెద్దల సూచనలు, సలహాలమేరకు ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. సర్వ మానవాళికి మేలు చేకూర్చే విధంగా ఇలాంటి కార్యక్రమాలను రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి స్థానిక అధికారులకు కమిటీ పర్యవేక్షకులకు పలు సూచనలు జారీ చేశారు. పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

బిర్సా ముండాకు ఘన నివాళి

విశాలాంధ్ర-మర్రిపాడు: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీ గిరిజన రైతు నాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా మంగళవారం మర్రిపాడు మండల కేంద్రం లో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల కోసం పోరాడుతూ చిన్న వయస్సులో ప్రాణ త్యాగం చేసి స్వాతంత్ర పోరాట చరిత్రలో బిర్సా ముండా చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. గిరిజనులకు భూములు కావాలని అనేక ఉద్యమాలు చేశారన్నారు.ఈ సందర్భంగా గతంలో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమాల ను పురస్కరించుకొనివాటి అనుభవాలను అనుసరించి కొత్త తీర్మానాలను చేసుకొనేందుకు డిసెంబర్ 13 నుండి 16 వరకు కేరళలోని త్రిసూర్ లో35వ అఖిలభారత కిసాన్ రైతు మహాసభ లు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మహాసభలో విషయాలను చర్చించి తదనంతరం రైతాంగానికి ఏ కార్యక్రమాలు చేయాలో మహాసభలలో తీర్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు .కేంద్రప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను చేయలేమని చేతులు ఎత్తేశారన్నారు. రైతు నల్ల చట్టాలను మరలా పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుం దన్నారు.ఎంఎస్ స్వామినాథ న్ సిఫార్సు ప్రకారం రైతులకు మద్దతు ధర గ్యారం టీ చట్టం చేయాలని,దేశ వ్యాప్తంగా రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ ను కొన సాగించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఒత్తిళ్లకు రాష్ట్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు అమర్చేందు ప్రయత్నిస్తుందని శ్రీకాకులంలో 36వేల మోటార్లకు మీటర్లు పెట్టారని మోటార్లకు మీటర్లు పెడితే రైతుల మెడలకు ఉరిత్రాళ్ళు బిగిం చినట్లేనని అలాంటి చట్టాలను ఉప సంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ రైతు సంఘం అధ్యక్షులు గంగినేని నారాయణ, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, రైతులు పాల్గొన్నారు.

17న టీడీపీ మండల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర- రాపూరు: ఈనెల 17 వతేది శనివారం వెంకటగిరి లో ని ఎస్ఆర్ఎల్ కళ్యాణ మండ పంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధ్యక్ష తన జరిగే నియోజక వర్గ టీడీపీ సర్వసభ్య సమావేశంకు మండల నాయకులతో మంగళవారం రాపూరు తెలుగంగ గెస్ట్ హౌస్‌లో రాపూరు మండల టీడీపీ పరశీలకులు ఏలేశ్వరం రామచంద్రనా యుడు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారని రాపూరు మండల టీడీపీ అధ్యక్షులు దందోలు వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం వెంకటగిరిలోని ఎస్ఆం "ఎల్ కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగే నియోజకవర్గ టీడీపీ సర్వసభ్య సమావే శం గురించి, పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఓట్ల చేర్పులు అభ్యంతరాల పరిశీలన గూర్చి, ఓటర్ లిస్టు మార్పు చేర్పులు గురించి చర్చించేందుకు నిర్వహించే సర్వ సభ్యసమావేశానికి మండలం ల లోని అన్ని విభాగాలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, యూని ట్ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని ఈ సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని దందోలు వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో తిరుప తి పార్లమెంట్ అధికార ప్రతిని ధి రాపూరు క్లస్టర్-4 ఇన్చార్జి నువ్వుల శివరామకృష్ణ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తుమాట "పెంచలయ్య, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, ఆకలివలస గ్రామ అధ్యక్షులు కొండలపూడి శివారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కృష్ణకు సంతాపం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు సినీ నటులు సూపర్ స్టార్ కృష్ణ మృతికి రాజ్యసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంతాపం తెలిపారు. తెలుగు సినీ నటులు సూపర్ స్టార్ కృష్ణ మరణం బాధాకరమని, పాతతరం అగ్రనటుల్లో ఒకరైన కృష్ణ దాదాపు 350 కు పైగా చిత్రాలలో నటించడమే కాకుండా, దర్శకునిగా, నిర్మాతగా కూడా పలు చిత్రాల నిర్మాణంలో భాగస్వాములయ్యారన్నారు. సినీ పరిశ్రమకు చేసిన సేవకు పద్మభూషణ్ అవార్డును కూడా అందుకున్నారని, ఎంపీగా పనిచేసి ప్రజలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి కృష్ణ అన్నారు. కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నామన్నారు.

సింహాద్రికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర- బిట్రగుంట: ప్రపంచ బాలల దినోత్సవం , నెహ్రూ యవకేంద్రం ఫౌండేషన్ డే సందర్భంగా నెల్లూరు కస్తూర్బా కలాక్షేత్రం లో ఏర్పా టుచేసిన కార్యక్రమంలో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు కి ఉత్తమ సేవా పురస్కారం జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ మహేంద్ర రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సింహాద్రిరావు మాట్లాడుతూ ఆదరణ కేంద్రం ద్వార బాల బాలికలకు మరియు నిరాశ్రయులకు అందిస్తున్న సేవలు గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డు అందజేయడం జరిగిందని,అవార్డు అందుకొన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఇఓ. చిరంజీవి,జిల్లా సెట్నల్ అధికారి జయప్రకాశ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేసిన డిఎస్పీ

విశాలాంధ్ర- కావలి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వెంకటరమణ మంగళవారం కావలి ఆర్టీసి బస్టాండ్ ను తనిఖీ చేసి పలు భద్రతా సూచనలు డిపో అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే బస్టాండ్ ప్రాంగణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఏర్పాటు చేసి ఉన్న కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. బస్టాండ్ లో ఆవరణలో షాపులు నిర్వహిస్తున్నవారు తమ షాపు వద్ద, మిగతా ప్రాంతాలలో ఆర్టీసి యాజమాన్యం సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా నేరస్థులను వెంటనే గుర్తించే అవకాశం వస్తుందని పేర్కొన్నారు. బస్టాండ్ లోని పోలీసు అవుట్ పోస్టులో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. దిశ యాప్ గురించి మహిళా ప్రయాణికులకు మైక్ ద్వారా పదే పదే తెలి యపరచాలని కోరారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసు లు మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో నేరాల నియంత్ర ణకు డియస్పీ తీసుకుంటున్న చర్యలను అభి నందించారు. ఈ విషయంలో పోలీసువారికి తమ పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం.రామకృష్ణ, కంట్రోలర్ డి.వెంకట స్వామి, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్ లు డి.రవిప్రకాశ్, యస్కె యం మస్తాన్ పాల్గొన్నారు.

వివిఎస్‌యులో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ గ్రంథాలయ విభాగం వారు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనను విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎం.సుందరవల్లి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొని జ్ఞాన సముపార్జనను పెంపొందించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమానికి అనుసంధాన కర్తగా గ్రంథాలయ ఇంచార్జ్ డాక్టర్. వై.సుధారాణి వ్యవహరించారు. వివిధ ప్రాంతాల ప్రముఖ పుస్తక ప్రచురణ మరియు విక్రయ సంస్థల పుస్తకాలు ఈ ప్రదర్శ నలో అందుబాటులో ఉంచబడ్డాయి. వివిధ శాస్త్ర విభాగాలకు, పోటీ పరీక్షలకు, వ్యక్తిత్వ వికాసానికి, సాహిత్యానికి, పురాణాలకు మరియు ఇతిహాసాలకు సంబంధించిన సుమారు 5వేలకు పైగా పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్. పి.రామచంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జి. విజయా నంద కుమార్ బాబు, ప్రొఫెసర్.అందే ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర, గ్రంథాలయ సిబ్బంది, పరిశోధక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వివిఎస్‌యు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారులకు ఆన్ లైన్ ఒరీంటేషన్ ప్రోగ్రాం

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఈ ఆన్ లైన్ ఒరీంటేషన్ ప్రోగ్రాం కు రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి డా. పి. అశోక్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వివిఎస్‌యు ఎన్ఎస్ఎస్ వాలం టీర్ల సేవలు రాష్ట్ర జాతీయ స్థాయి లో గుర్తించబడ్డాయని పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి పోస్ట్ ఎంతో బాధ్యతా యుతమైందని, పవిత్రమైందని, అందరూబాధ్యతా యుతంగా తీసుకొని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రోగ్రాం అధికారుల విధులు, వారి బాధ్యతలు, ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి? ఎలా చేయాలి? వంటి వాటి మీద విపులంగా వివరించారు. తదుపరి ఈ మధ్య కాలంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారు తీసుకొచ్చిన కొత్త నిర్ణయాల గురించి తెలిపారు. సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాల నుంచి 85 మంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకి మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆనం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలోని వెపినాపి గ్రామములో మంగళవారం గడప గడప కు మన ప్రభుత్వంలో మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి తెలిపారు. వేపినాపి సచివాలయ పరిధిలో 469 నివాస గృహాలకు నవ రత్నాలు వైఎస్ఆర్ సంక్షేమ పథకాల ద్వారా 1396 మంది లబ్ధిదా రులకు 3 కోట్ల 43 లక్షల 77 వేల 168 రూపాయలు వారి ఖాతాలకు జమ చేశామన్నారు. నూతన సచివాలయ భవ నానికి రూ.40లక్షలు, నూతన రైతు భరోసా కేంద్రానికి రూ.21.50 లక్షలు, బల్క్ మిల్క్ చిల్ యూ నిట్ కు 17.67 లక్షల రూపాయలు, నాడు నేడు ద్వారా ఫేస్1లో రామదేవిపల్లి యంపిపి పాఠశాల అభివృద్ధి కోసం 14.14 లక్ష లు,వేపినాపి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ కోసం 1.52 కోట్ల రూపాయలు, అంకమ్మ గుడికి తారు రోడ్డు కోసం 1.50 కిలోమీ టరు- 90 లక్షల రూపాయలు, పొదలకూరు - రాపూరు రోడ్డు నుండి వేపినాపి రోడ్డు కోసం రూ.16 లక్షలతో త్వరలో టెండర్లు పిలు స్తారని,ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాల అమలు తీరును లబ్ధిదా రులతో సమీక్షించి తెలిపారు. ఈ సందర్భంగా పలు సంక్షేమ పథకాల ద్వారా యూనిట్లను లబ్ధి దారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చెన్ను బాల కృష్ణారెడ్డి, రాపూరు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ బత్తిన పట్టాభి రామిరెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు, అధికారులు మండల వైసీపీ నాయకులు సర్పంచ్‌లు, ఎంపిటీసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మద్యం షాపులు తనిఖీ

విశాలాంధ్ర- సీతారాంపురం: జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపింటెండెంట్ ఆదేశాల మేరకు నెల్లూరు ఈఎస్ స్క్వాడ్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్. మహబూబ్ బాషా మంగళవారం సీతారాం పురం మండలం లోని రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, మద్యం బాటిళ్లను, నగదును పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో అమ్మకాలు జరిపిన నగదు ను మరుసటి రోజు క్రమం తప్పకుండా సక్రమంగా బ్యాంకులో జమ చేయాలన్నారు. బ్యాంకు నందు జమ చేసిన నగదు రసీదు లను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం షాపులను నిర్వహిం చాలన్నారు. రికార్డులలో నందు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుండాలన్నారు. ప్రతి బాటిల్ ను స్కాన్ చేసే అమ్మాలన్నారు. మద్యం బాటిళ్లను ఎమ్మార్పీ కంటే ఎక్కువ కు అమ్మరాదని,అట్లు అమ్మిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఒకరికి రోజుకు మూడు బాటిళ్ళ కంటే ఎక్కువ ఇవ్వరాదని, ప్రభుత్వం నిర్ణ యించిన తేదీలలో నెలకు నాలుగుసార్లు దుకాణంలోని స్టాక్ ను తప్పకుండా స్కాన్ చేయాలన్నారు. ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తు న్నట్లు సమాచారం అందితే వారి వివరాలను వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. మద్యం దుకాణాల పరిసర ప్రాంతాల్లో మద్యం సేవించరాదన్నారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల్లో రికార్డులు నగదు సక్రమంగా ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనలను ఆదేశాలను కాదని దుకాణంలో పని చేసే సిబ్బంది వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట సిబ్బంది ఎస్. మురళీ కృష్ణ, ఎం. పద్మయ్య, విపి. రత్నం ఉన్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

మెయిన్ రోడ్లపై వాహన దారుల అగచాట్లు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండ లంలో పడుతున్న ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షా నికి మెయిన్ రోడ్లు పెద్ద పెద్ద గుంతలు పడి ఎటు చూసినా వర్షపు నీటితో బుర దతో నిండి చెరువును తలిపిస్తూ వాహన దారులు గుంతలు కనపడక ప్రమాదానికి గురవుతున్నారు. రాపూరు లోని మద్దుల మడుగు నాల్గు కూడలి సెంటర్ నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, రాపూరు టౌన్ పొయే కూడలిలోని మెయిన్ రోడ్లు దుస్థితితో చెరువును తలపిస్తున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరమ్మతులు అయినా చేసి వాహన దారుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పిఎంపి వేణుగోపాల్‌కు ఎన్‌వైకే బెస్ట్ వాలంటీరు ప్రశంసా పత్రం

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెహ్రూ యువకేంద్రం వ్యవస్థాపక దినోత్సవం సందర్భం గా కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, నెహ్రూ యువకేంద్ర నెల్లూరు. బెస్ట్ వాలంటరీ ఇన్ సర్వీస్ 20021 22 గాను ఉత్తమ సేవలు అందించిన జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాలు జెడ్పి సీఈఓ బి.చిరంజీవి చేతుల మీదుగా ఈప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, జీవో ఎన్జీవో నోడల్ అధికారి కె.సహదేవయ్య సహకారంతో 2021-22 సంవత్సరంలో పిఎంపి అసోసియేషన్ ద్వారా ఎన్నో సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్యంపై అవగాహన కల్పించినందుకు గుర్తుగా ప్రభుత్వం ప్రశంసా పత్రం అంద జేసినట్లు తెలిపారు. నాకు సహకరించిన పీఎంపీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపా రు. ఈకార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ ఎ.మహేంద్ర రెడ్డి, జిఓ ఎన్జీఓ నోడల్ అధికారి కె.సహదేవయ్య, ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి జయప్రకాష్, విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్సిసి కోఆర్డినేటర్ డా.దయాశంకర్ పాల్గొన్నారు.

కృష్ణకు సైకత చిత్రంతో నివాళి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: సినీ రంగంలో తన కొంటూ ఓ ప్రత్యేక స్థానంతో ఓ ధ్రువ నక్షత్రంగా పేరు సంపాదించుకున్న ఘట్టమనేని కృష్ణ మృతికి సంతాపంగా చిల్లకూరు మండ లంలోని ఏరూరు గ్రామ సముద్ర తీరంలో సైకత శిల్పి మంచాల సనత్ కుమార్ కృష్ణకు నివాళి అర్పిస్తూ ఆయన సైకత చిత్రాన్ని చిత్రీకరిం చారు. ట్రిబ్యూట్ టూ సూపర్ స్టార్ కృష్ణ అనే టైటిల్ తో నివాళి అర్పించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: స్థానిక కోవూరు వైకెఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో డిపార్టుమెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రారంభోత్సవ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ ప్రసూన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల ఉపయోగార్థం అన్ని రకాల పుస్తకాలను ఒక చోట చేర్చి పరిరక్షించే ప్రదేశాన్ని గ్రంథాలయాలు అంటారాని ఈ గ్రంథాలయలు ఆధునిక దేవాలయాలుగా నేటికి చెక్కుచెదరని ఆదరణతో భాసిల్లుతున్నాయని , విజ్ఞాన భాండాగారాలుగా పేరొందిన గ్రంథాయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చు. ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు. లక్ష్యాలను సాధించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాంప్రసాద్ ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డాక్టర్ నరమాల. ప్రభాకర్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైమ్ సిటీగా మారుతున్న నెల్లూరు

- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండ
- జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఇటీవల నెల్లూరు నగరంలో జరిగిన ఘటన చూస్తుంటే నెల్లూరు నగరం క్రైమ్ సిటీగా మారుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని జన సేన జిల్లా అధ్యక్షుడు చెన్నా రెడ్డి మనుక్రాంత్ అన్నారు. ఓవెల్ బాధిత చిన్నారి తల్లిదండ్రులతో మంగళవారం జనసేన బృందం నెల్లూరు ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారికి సంబంధించిన రిపోర్టులను సక్రమంగా ఇవ్వలేదని అధికారులు అత్యంత ప్రాధాన్యం ఉన్న ఈ ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ జనసేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జనగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు, కృష్ణ - పెన్నా కమిటీ కన్వీనర్ కోలా విజయలక్ష్మి , రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శిలు షేక్ అలియా , రాధమ్మ , సావిత్రి నగర నాయకులూ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MOHAMMED SHAHIDA BEGUM W/o MOHAMMED AHAMED BASHA(Old Name) bearing Passport No.H4558176, resident of D.No.20-4-76, Maclines Road, Kotamatta, Nellore, SPSR Nellore Dist.A.P., shall henceforth be known as

MOHAMMED SHAHIDA W/o MOHAMMED AHAMED BASHA
(New Name)

CHANGE OF NAME

I, AMBALAL PRATHIBHA D/o AMBALAL(Old Name) resident of D.No.13-351, Achari Street, Nellore, SPSR Nellore Dist., A.P., shall henceforth be known as

PRATHIBHA JAIN
D/o AMBALAL JAIN
(New Name)